నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
06.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
30 ఏప్రిల్ 2025
పేజీలు 8

## ఎయిర్‌పోర్టుకు అవార్డు

జీఎమ్మార్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (జీహెచ్ఐఏఎల్)కు స్కైట్రాక్స్ సర్వేలో దక్షిణాసియా, భారత్‌లో 'బెస్ట్ ఎయిర్‌పోర్ట్ స్టాఫ్ 2025' అవార్డు లభించింది. స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో ఏప్రిల్ 10న నిర్వహించిన ప్యాసింజర్ టెర్మినల్ ఎక్స్‌పో 2025లో ఈ అవార్డును అందజేశారు. ఈ అవార్డు రావడం ఇది నాలుగోసారి. 2025కు ప్రపంచంలోనే ఉత్తమ విమానాశ్రయంగా సింగపూర్‌లోని చాంగీ ఎయిర్‌పోర్ట్ మొదటి స్థానంలో, దోహాలోని హమద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ రెండో స్థానంలో నిలిచాయి.

# సులువుకాదు.. కష్టమైనా సాధించవచ్చు

**– అమన్ తివారీ : 74 ర్యాంకర్**

**డిగ్రీ చేస్తున్నప్పుడే సివిల్స్‌పై దృష్టి సారించాడు. మ్యాథ్స్ ఆప్షనల్ సబ్జెక్ట్ ఎంచుకున్నాడు. రోజుకు పది గంటలు చదివాడు. మొదటి ప్రయత్నంలోనే 74వ ర్యాంక్ సాధించాడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన అమన్ తివారీ. ఇతర వివరాలు ఆయన మాటల్లో తెలుసుకుందాం..**



- ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో పుట్టి పెరిగాను. నాన్న ఎస్బీఐలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. అమ్మ గృహిణి.
- విద్యాభ్యాసం లక్నోలోనే పూర్తి చేశాను. ఐఐటీ ఢిల్లీలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో చేరాను.

**యూపీఎస్సీ వైపు ఎందుకు రావాలనుకున్నారు?**

- గ్రాడ్యుయేషన్ చేస్తున్నప్పుడే సివిల్స్ రాయాలని నిర్ణయించుకున్నాను. ఎప్పుడూ లీడర్‌షిప్ పొజిషన్‌లో ఉండాలని కోరిక. ఎందుకంటే యంగ్‌లీడర్‌గా నా జిల్లాకు, నగరానికి, దేశానికి ఏదైనా మార్పు తీసుకురావాలనే కోరిక బలంగా ఉండేది. అంతేకాకుండా నా తల్లిదండ్రులది కూడా అదే కల.

**గ్రాడ్యుయేషన్ తరువాత సివిల్స్ రాశారా?**

- గ్రాడ్యుయేషన్ 2021లో పూర్తి చేశాను. ఐఐటీలో బీటెక్ పూర్తి చేసి క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో జాబ్ సాధించాను. సామ్‌సంగ్‌లో చేరి రెండేండ్లు పనిచేశాకా రిజైన్ చేసి 2023లో సివిల్స్ ప్రిపరేషన్ ప్రారంభించి 2024లో సీఎస్ఈ పరీక్ష మొదటిసారి రాశాను.

**ఆప్షనల్ సబ్జెక్ట్ ఏం తీసుకున్నారు?**

- మ్యాథమెటిక్స్ తీసుకున్నాను. దీనికోసం ఢిల్లీలో చాలామంది టాపర్స్ చదివిన కోచింగ్ సెంటర్ నోట్స్ తీసుకున్నాను. సెల్ఫ్ స్టడీతో మొత్తం కోర్సును కంప్లీట్ చేశాను. టెస్ట్ సిరీస్ కూడా మ్యాథ్స్ కోసం తీసుకున్నాను.
- ఇంజినీరింగ్ బ్యాక్‌గ్రౌండ్ నుంచి వచ్చాను కాబట్టి జీఎస్, కరెంట్ అఫైర్స్‌లో పట్టు సాధించడానికి ఆన్‌లైన్ కోచింగ్ తీసుకున్నాను. దీనిలో కోర్ సబ్జెక్ట్స్ అయిన హిస్టరీ, జాగ్రఫీ వంటివన్నీ కవర్ చేశాను. అలాగే వార్తా పత్రికలు (హిందూ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ వంటివి) చాలా ఉపయోగపడ్డాయి.
- మ్యాథమెటిక్స్ ఆప్షనల్‌గా ఎంచుకొనే ముందు ఇతర సబ్జెక్ట్స్‌ను పరిశీలించాను. ఉదాహరణకు ఆంత్రోపాలజీ, సోషియాలజీ వంటివి. సైన్స్ స్టూడెంట్ అవడంతో అవి కష్టంగా అనిపించాయి. అవి జీఎస్‌లో ఎంతో సహాయపడేవి. కానీ ఆప్షనల్‌ను బలంగా ఉండేలా చూసుకోవాలనుకున్నా. ఎందుకంటే మెయిన్స్‌లో స్కోరింగ్‌కు ఉపయోగపడాలని మ్యాథ్స్‌ను ఎంచుకున్నాను అలాగే మ్యాథ్స్ అంటే ఆసక్తి కూడా ఉండటం మరో కారణం.

**రోజుకు ఎన్ని గంటలు ప్రిపేరయ్యారు?**

- రోజుకు 8 నుంచి 10 గంటలు, పరీక్షలు దగ్గరపడుతున్న సమయంలో 12–14 గంటల చదివాను.
- అన్ని గంటలు చదివాం.. ఇన్ని గంటలు చదివాం అంటారు కానీ.. యూపీఎస్సీ ప్రిపరేషన్‌లో ఎన్ని గంటలు చదివాం అనేదానికంటే ఎన్ని తక్కువ బ్రేక్స్ తీసుకున్నాం అనేది ముఖ్యం. అంత సమయాన్ని వెచ్చిస్తేనే అనుకున్న లక్ష్యాన్ని చేరగలం. సులువుగా అనలేను కానీ కష్టమైనా చేరుకోవచ్చు.
- కేవలం ఒక్క సంవత్సరం ప్రాక్టీస్ చేసి ఫస్ట్ అటెంప్ట్‌లోనే సాధించాను. ఎందుకంటే ఒక శిఖరాన్ని అధిరోహించాలంటే ఎంతో నిబద్ధత అవసరం. ఇందుకు సోషల్ మీడియాపై వెచ్చించే సమయాన్ని పూర్తిగా ప్రిపరేషన్‌కు కేటాయించాలి.
- జనరల్ స్టడీస్ కోసం లక్ష్మీకాంత్ పాలిటీ, ఎథిక్స్‌కు లెక్సికాన్ వంటివి బుక్స్ ఉన్నాయి. లక్ష్యంతో సాధించాలని, డిస్ట్రాక్ట్ అవకుండా దృఢ సంకల్పంతో ఉన్న వ్యక్తికి ఈ మాక్ టెస్ట్‌లు, న్యూస్ పేపర్స్, స్టాండర్డ్ బుక్స్ ఎంతో సహాయపడతాయి.

**మ్యాథమెటిక్స్ కోసం రిఫర్ చేయాల్సిన బుక్స్?**

- మ్యాథ్స్ కోసం ముందు చెప్పినట్లు ప్రీవియస్ స్టూడెంట్స్ నుంచి నోట్స్ తీసుకొని, వాళ్లు అందులో అందించిన డిటెయిల్డ్ నోట్స్ వల్ల సెల్ఫ్ స్టడీతో మొత్తం కోర్సును కంప్లీట్ చేయగలిగాను.
- వాస్తవానికి ఏ బుక్ మంచిదనేది గూగుల్‌లో చూసినా లభిస్తుంది. కానీ ఏ బుక్ రిఫర్ చేయాలనే దానికంటే ఎలా సాల్వ్ చేస్తున్నాం, ఆ కాన్సెప్ట్ ఏంటి అనేది అర్థం చేసుకోవాలి.
- వీలైనన్ని ఎక్కువ ప్రాబ్లమ్స్‌ను సాల్వ్ చేసి, ఎక్కువ ప్రాక్టీస్ చేసి ఎక్కువ టెస్ట్ సిరీస్ చేస్తే ఆత్మస్థైర్యం పెరుగుతుంది.
- ఇంటర్‌లో, ఇంజినీరింగ్ మొదటి రెండు సంవత్సరాల్లో ప్రతి విద్యార్థికి మ్యాథ్స్ కామన్ సబ్జెక్ట్‌గా ఉంటుంది. ఆ బ్యాక్‌గ్రౌండ్‌తో మ్యాథ్స్‌ను ఆప్షనల్ సబ్జెక్ట్‌గా తీసుకొని రాణించడానికి సరిపోదు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చేశాను. యూపీఎస్సీలో అడిగే మ్యాథ్స్‌కు సంబంధించి కొన్ని అంశాలు ఇంజినీరింగ్‌లో నేర్పించారు. కానీ ఎన్నో అంశాలను ప్రత్యేక కోచింగ్ తీసుకుంటే తప్ప నేర్చుకోడానికి సాధ్యపడదు.
- దీనికి ఎంతో కృషి అవసరం. వివిధ అంశాలను, ఉదాహరణ ప్రశ్నలను తీసుకొని నిరంతరం ప్రాక్టీస్ చేయాలి.

**ఇంటర్వ్యూ ఎంతసేపు జరిగింది? ఎవరు చేశారు?**

- సంజయ్ వర్మ బోర్డ్ ఇంటర్వ్యూ చేసింది. దాదాపు 25–30 నిమిషాలు కొనసాగింది.
- రూంలోకి వెళ్లగానే మొదట చాలా టెన్షన్‌తో కూడిన వాతావరణం ఉంది. ఎదురుగా ఎంతో అనుభవం ఉన్న బ్యూరోక్రాట్స్‌ను చూడగానే భయం వేసింది. కానీ మొత్తానికి ఇంటర్వ్యూని పూర్తి చేశాను. కొన్ని ప్రశ్నలకు జవాబు చెబుతూనే కొన్నింటిని స్కిప్ చేశాను.
- ఇంటర్వ్యూలో హోం స్టేట్, జిల్లా గురించి కాకుండా వివిధ అంశాల గురించి అడిగారు. ఎక్కువగా నా హాబీస్‌కు సంబంధించి ప్రశ్నలు అడిగారు. అడిగిన అన్ని ప్రశ్నల్లో నాకు బాగా ఆశ్చర్యాన్ని కలిగించిన ప్రశ్న, ఊహించని ప్రశ్న ఒకటి బాగా గుర్తుండిపోయింది. అది బ్యాడ్మింటన్‌కు సంబంధించి ఒక ట్రికీ ప్రశ్న అడిగారు. సాధారణంగా బ్యాడ్మింటన్ ఆడుతూ ఒక వ్యక్తి ఎంత దూరం పరిగెడుతాడు? అది ఎప్పుడూ ఊహించనిది. అది కొంచెం టఫ్‌గా ఫీలైన ప్రశ్న. ఆ ఒక్కటి మినహాయించి మిగిలిన ఇంటర్వ్యూ అంతా బాగా జరిగింది.

**ఈ ప్రయాణంలో ఎదుర్కొన్న హర్డిల్స్?**

- క్లిష్ట పరిస్థితులు అంటే.. పర్సనల్‌గా ఫీల్ అయ్యింది ఎన్ని మార్క్స్ స్కోర్ చేశాను అనేది ఇప్పటికీ తెలియదు.
- ప్రిలిమ్స్, మెయిన్స్ ఆఖరికి ఇంటర్వ్యూ క్లియర్ చేసినా నేటికీ ఏ సబ్జెక్ట్‌లో ఎంత స్కోర్ చేశాను అనేది తెలియకపోవడం అనేది ఒత్తిడిగా భావించాను.
- అంతేకాకుండా మెయిన్స్‌లో ఇచ్చే ప్రశ్నల గురించి ప్రత్యేకంగా మాట్లాడాలి. మెయిన్స్‌లో ఇచ్చే ప్రశ్నలు చాలా కఠినంగా మార్చారు. ఎందుకంటే సమయస్ఫూర్తితో వ్యవహరించి స్పాట్‌లో ఎంతో శ్రద్ధతో ఆలోచించి రాయాలి.
- వీటితో పాటు నా మిత్రులు చాలా మంది మంచి ఉద్యోగం చేస్తూ సంపాదిస్తూ ఉంటే సంపాదన లేకుండా ప్రిపేరవుతున్నప్పుడు ఆర్థికంగా కొంత ఒత్తిడి కూడా ఉంటుంది. ఎలాగైనా సాధించాలి లేకపోతే సమయం, ధనం వృథా చేస్తున్నాం అనే భావన మనసులో ఒత్తిడిని పెంచుతుంది. దాన్ని ఓపికతో ఎదుర్కొని నిలవాలి, గెలవాలి.
- చదవడం వల్ల వచ్చే ఒత్తిడి కంటే కూడా పరీక్ష గురించి ఆలోచించడం, సరిగ్గా ప్రిపేర్ అయ్యానా? లేదా? బెస్ట్ ఇవ్వగలనా? లేదా? ఎలా పెర్ఫార్మ్ చేయగలను అనే ఆలోచనల ఒత్తిడి చాలా ఉంటుంది.

**ఐఐటీ బ్యాక్‌గ్రౌండ్ నుంచి సివిల్స్ చేసేవారు ఎదుర్కొనే సమస్యలు?**

- సాధారణంగా ఐఐటీ లేదా ఇంజినీరింగ్ చేసి ఉద్యోగంలో చేరి మధ్యలో సివిల్స్‌పై మక్కువతో వచ్చే ప్రతిఒక్కరూ తమ మనసులో గివప్ అనే మాటను తీసేయాలి.
- సివిల్స్ సాధించాలనే దృఢ సంకల్పం ఉన్నప్పుడు అడ్డుగా ఎన్ని వచ్చినా ఎదురొడ్డి ఎన్ని అటెంప్ట్‌లు ఇచ్చి అయినా నిలబడాలి. ఆ సంకల్పం ఎంత బలంగా ఉంటే విజయం అంత ఘనంగా ఉంటుంది.
- కానీ నా విషయంలో ఇది వేరు. నేను ప్రిపరేషన్ మొదలు పెట్టాలనే ఆలోచన వచ్చిన రోజే రెండు అటెంప్ట్స్ మాత్రమే ఇవ్వాలని అనుకున్నాను. ఎందుకంటే అంతకుమించి ప్రయత్నాలు చేసి ఆదాయం లేకుండా ఉంటే ఆర్థికంగా కష్టమవుతుందని భావించాను.
- ఇంజినీరింగ్ లేదా ఐఐటీతో ఉద్యోగం చేసి మధ్యలో అటెంప్ట్ ఇచ్చే వారికి ఒకటే చెప్పాలనుకుంటున్నా.. ముందుగా ఇన్ని అటెంప్ట్స్ మాత్రమే ఇస్తానని నిర్ణయించుకోవాలి. 3 లేదా 4 అని ఏదో ఒక అంకెను మదిలో ఉంచుకొని, రాని పక్షంలో తర్వాత దారిని కూడా ముందుగా ఊహించి సిద్ధం చేసుకొని ఆ దిశగా అడుగులు వేయడం మేలు. నిర్ణయించుకొన్న తర్వాతే దిగడం మంచిది. సివిల్స్ సాధిద్దాం అనే నమ్మకం బలంగా ఉన్నవారు అటెంప్ట్స్‌తో పనిలేకుండా సాధిస్తారు. ఇది వారివారి సామర్థ్యాలను అనుసరించి నిర్ణయించుకోవాలి.

**భావి ఆస్పిరెంట్స్‌కు సలహాలు/సూచనలు?**

- ఈ దారిలో ప్రయాణం చాలా కఠినమైనది, సెల్ఫ్‌డౌటెడ్‌గా ఉంటుంది. ఎల్లప్పుడూ అప్రమత్తతతో ఉండాలి. స్ఫూరిని కోల్పోకూడదు.
- ఇప్పుడు ప్రిలిమ్స్ కూడా చాలా కఠినంగా మారింది.
- మోటివేషన్ కోల్పోకుండా మిమ్మల్ని మీరు ఎప్పుడూ ఎంగేజ్ చేసుకోండి. కాన్ఫిడెన్స్ తగ్గుతున్న ప్రతిసారి తల్లిదండ్రులు, స్నేహితులతో మాట్లాడుతూ ఉండండి. మీ భావాలను వారితో పంచుకోండి. తద్వారా మీ బ్యాటరీ రీచార్జ్ చేసుకోవచ్చు.
- నమ్మకంతో, ఓపికతో అడుగేయండి. అంతే కాని ఆశయాన్ని వదలకండి. ప్యాషన్, నిబద్ధత ఉంటే విజయం తప్పక వరిస్తుంది.

అవసరాల సాయిూశ్వర్

# Flipkart Foundation Scholarship 2024-25

- **Description:** Flipkart Group is committed to strengthening the retail sector including the Kirana Stores which form a significant part. As part of our endeavour, the Flipkart Foundation is supporting a scholarship for children of Kirana Store Owners to make them future-ready. This scholarship is dedicated to empowering children of Kirana Store Owners enrolled in professional STEM (Science, Technology, Engineering, Math) undergraduate programs.

**Eligibility:**
Applicants must be currently studying in the 1st year of professional undergraduate STEM (Science, Technology, Engineering, Math) courses at government colleges in India.

- One parent must be a Kirana Store Owner (KSO).
- Applicants must have scored at least 60% in their Class 12 exams.
- The annual family income should not exceed INR 5 lakh from all sources.

**Prizes & Rewards:**
Fixed scholarship of INR 50,000

**Last Date to Apply:**
01-05-2025

**Application mode:**
Online applications only

**Short Url:**
www.b4s.in/namasthe/FLIP1

**QR Code:**
https://d2w7l1p59qkl0r.cloudfront.net/static/images/scho-media/flipkart-foundation-scholarship-2024-25174 1170736.png